క్లుప్తంగా

ఎమ్మెల్యే సీతక్కకు చీర బహూకరణ

గోవిందరావుపేట : తెలంగాణ సంస్కృతి సంప్రదాయాల పండుగ బతుకమ్మ పండగ సందర్భంగా ములుగు ఎమ్మెల్యే ధనసరి సీతక్కని మండల సహకార సంఘం అధ్యక్షుడు పన్నాల ఎల్లారెడ్డి, బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు పులుగుజ్జ వెంకన్న మర్యాదపూర్వకంగా కలిసి చీరను బహూకరించారు.

ప్రశాంత వాతావరణంలో పండుగ జరుపుకోవాలి

గోవిందరావుపేట : మండల పరిధిలోని ప్రజలందరూ దసరా పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఎస్సై షేక్ మస్తాన్ అన్నారు. ఇతరులకు ఇబ్బంది కలుగకుండా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకోవాలని అన్నారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి ఇతరుల, మహిళల పట్ల అనుచితంగా ప్రవర్తిస్తే ఉపేక్షించేది లేదని ఎస్సై హెచ్చరించారు.

ఏర్పాట్లు సిద్ధం

ఏటూరునాగారం : మండల కేంద్రంలోని ఓడవాడలో దసరా ఉత్సవాలకు కావల్సిన ఏర్పాట్లు చేసినట్లు సర్పంచ్ ఈసం రామ్మూర్తి తెలిపారు. ఆదివారం మండల కేంద్రంలో రావణాసురవధ ప్రాంగణాన్ని ఆయన పరిశీలించి దసరా ఉత్సవ కమిటీ సభ్యులతో కలిసి ఏర్పాట్లపై చర్చించారు. సోమవారం జరగబోయే ఉత్సవాలకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. విద్యుత్ దీపాలు, తాగునీటి వసతి, పోలీసు బందోబస్తుతో పాటు భారీగేడ్లను కూడా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.

విస్తృత తనిఖీలు



గోవిందరావుపేట : మండల కేంద్రంలోని బుస్సాపూర్ క్రాస్ వద్ద జాతీయ రహదారి -165 పై ఎన్నికల స్క్వాడ్ సీహెచ్.శ్రీనివాస్ ప్రతి వాహనాన్ని నిలిపి తనిఖీ చేశారు. ఓటర్లను ప్రలోభపెట్టడానికి డబ్బులు, వస్తువుల పంపిణీ చేపట్టే అవకాశం ఉన్నందున ఏటురునాగారం, ములుగు మార్గాలకు వెళ్లే పలు వాహనాలను తనిఖీ చేసినట్లు చెప్పారు. ఎన్నికల నియమావళి అమల్లో ఉన్న నేపథ్యంలో ఎలక్షన్ ఫ్లైయింగ్ స్క్వాడ్ తన బృందంతో తనిఖీలు నిర్వహించారు. తనిఖీల్లో నాలుగు మండలాల ఫ్లైయింగ్ స్క్వాడ్ ఇన్‌చార్జ్ సిహెచ్ శ్రీనివాస్, కానిస్టేబుల్ అల్లం బాలయ్య, వీడియో గ్రాఫర్ రాజు పాల్గొన్నారు.

గ్రామస్తుల ఆందోళన



వెంకటాపురం(కె) : మండల పరిధిలోని వెంగళరావుపేట గ్రామ సమీపంలో రోడ్డుపై లారీలు, వాహనాలు పెద్ద సంఖ్యలో తిరుగుతుండడంతో రోడ్లపై దుమ్ము లేస్తుందని ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాని రోడ్డు మరమ్మతు చేయాలని కోరుతూ ఆదివారం గ్రామస్తులు ఆందోళన చేపట్టారు. దీంతో రోడ్లపై వాహనాలు నిలిచిపోయి ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా ప్రాంతానికి చేరుకొని ఆందోళన కారులతో మాట్లాడి విరమింపచేశారు.

ఆలయ హుండీ చోరీ

వాజేడు: మండల పరిధిలోని కాసారంలోని పొలాల వద్ద ఉన్న మైసమ్మ దేవత హుండీని గుర్తుతెలియని వ్యక్తులు అపహరించారు. శనివారం రాత్రి హుండీని దొంగిలించిన వారు హుండీని పగుల గొట్టి అందులోని నగదును ఎత్తుకెళ్లారు. హుండీని సమీప అడవిలో పడవేశారు. హుండీని దొంగిలించిన విషయంలో పోలీసులు విచారణ జరిపి నిందితులను పట్టుకుని శిక్షించాలని భక్తులు కోరుతున్నారు.

పరామర్శ

ములుగు రూరల్: మండలంలోని జంగాలపల్లికి చెందిన చార్లెస్ రాజు రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా ఆయన కుటుంబ సభ్యులను ములుగు ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి సీతక్క పరామర్శించారు. ఆదివారం రాజు పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆమె వెంట పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఉన్నారు.

బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి

వెంకటాపురం(కె): బీఆర్ఎస్‌తోనే ఏజెన్సీలోని గ్రామాల అభివృద్ధి సాధ్యమని ఖమ్మం ఎమ్మెల్సీ తాత మధు, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్‌బాబు అన్నారు. స్థానికంగా బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రజా సంక్షేమ కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారన్నారు. కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షుడు పల్లా బుచ్చయ్య, నాయకులు గంపా రాంబాబు, పిల్లారి శెట్టి మురళి, నర్సింహామూర్తి, తదితరులు పాల్గొన్నారు.

ములుగు : బతుకమ్మ పేరుస్తున్న ఎంపీపీ శ్రీదేవి



ములుగు : బతుకమ్మలతో వెళ్తున్న మహిళలు



ఏటూరునాగారంలో..



ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

సద్దుల బతుకమ్మ వేడుకలను ములుగు జిల్లా వాసులు ఆదివారం ఘనంగా నిర్వహించుకున్నారు. ఉదయం నుంచి పూలను సేకరించి సాంప్రదాయ బద్దంగా బతుకమ్మలను పేర్చారు. ములుగు ఎ మ్మెల్యే ధనసరి సీతక్క కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షుడు గొల్లపల్లి రాజేందర్‌గౌడ్ ఇంట్లో స్వయంగా బతుకమ్మను పేర్చి నిమజ్జనానికి బయలుదేరారు. ములుగు ఎంపీపీ గంద్రకోట శ్రీదేవి-సుధీర్ యాదవ్ ఇంట్లో బతుకమ్మలను పేర్చారు. చిన్నారులు, మహిళలు బతుకమ్మలతో హాజరై అలరించారు. ఏటూరునాగారంలో జరుగుతున్న బతుకమ్మ వేడుకలకు జెడ్పీ చైర్మన్, ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి హాజరై మహిళలతో కలిసి నృత్యాలు చేశారు. పోయిరా గౌరమ్మ పోయిరా అంటూ పాటలు పడుతూ జంపన్నవాగులో బతుకమ్మను నిమజ్జనం చేశారు. అనంతరం బతుకమ్మ, గౌరవమ్మలకు సమర్పించిన ప్రసాదాలను ప్రజలకు పంపిణీ చేశారు. వారి ముత్తైదువులకు పసుపు, కుంకుమలను ఇచ్చుపుచ్చుకుంటూ సంబురాలు జరుపుకున్నారు.

– సాక్షి నెట్‌వర్క్



ఏటూరునాగారం : బొడ్రాయివద్ద బతుకమ్మ ఆడుతున్న మహిళలు



ఏటూరునాగారం : బతుకమ్మతో చిన్నారులు



కన్నాయిగూడెం : బతుకమ్మతో తల్లీకూతురు



ములుగు రూరల్ : మల్లంపల్లిలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు, చిన్నారులు



ఎస్ఎస్‌తాడ్వాయి : బతుకమ్మతో యువతి



ఏటూరునాగారం : బతుకమ్మలతో వెళ్తున్న ఆడపడుచులు



మంగపేట : బతుకమ్మ ఆడుతున్న మహిళలు, యువతులు



మంగపేటలో..



ఏటూరునాగారం : రామాలయం వద్ద బతుకమ్మ ఆడుతున్న మహిళలు



ఏటూరునాగారం : బతుకమ్మలను ఎత్తుకొని వాగుకు వెళ్తున్న మహిళలు



వాజేడు: బతుకమ్మలతో వెళ్తున్న మహిళలు





ములుగు రూరల్ : బతుకమ్మలతో వెళ్తున్న చిన్నారి, యువతి



వెంకటాపురం(కె) : బతుకమ్మలను పేరుస్తున్న మహిళలు

దుర్గాదేవికి ప్రత్యేక పూజలు



ఏటూరునాగారం : పూజలు చేస్తున్న భక్తులు



కాళికామాత అలంకరణలో అమ్మవారు

ఏటూరునాగారం: స్థానిక రామాలయంలో శ్రీదేవి శరన్నవరాత్రుల్లో భాగంగా ఆదివారం అమ్మవారు దుర్గాదేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అర్చకులు యల్లప్రగడ సూర్యనారాయశర్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలను భక్తులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అలయ చైర్మన్ మోడెం రమేష్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు. అలాగే రామాలయంలో రాత్రి 10 గంటలకు మహిషాసురమర్ధిని అవతారాన్ని అలంకరించి బలిహరణ కార్యక్రమాన్ని చేపట్టారు. మండల కేంద్రంలోని కన్యకాపరమేశ్వరి ఆలయం వద్ద దుర్గామాతను మహిషాసురమర్ధిని(కాళికమాత)గా అలంకరించారు. అర్చకుడు యల్లప్రగడ రాధాకృష్ణశర్మ ప్రత్యేక పూజలు నిర్వహించి దూప దీప నైవేద్యాలను సమర్పించారు. జగన్మాతకు ప్రత్యేక అర్చనలు చేపట్టి బలిహరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే బొడ్రాయివద్ద ప్రత్యేక పూజలు చేపట్టారు.

సాయిబాబా ఆలయంలో

స్థానిక సాయిబాబా ఆలయంలో దుర్గాదేవి, మహిషాసురమర్ధిని అవతారంగా అమ్మవారిని అలంకరించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మేర్గు సత్యం , కమిటీ సభ్యులు పాల్గొన్నారు. అదేవిధంగా క్రాస్‌రోడ్డులోని అమ్మవారికి అర్చకులు మణిశర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు.

పార్టీ కార్యాలయ ప్రారంభానికి ముహూర్తం ఖరారు

ములుగు: జిల్లా కేంద్రంలో నూతనంగా నిర్మించిన బీఆర్ఎస్ జిల్లా కార్యాలయానికి ముహూర్తం ఖరారైంది. సోమవారం విజయ దశమి సందర్భంగా ఉదయం 11 గంటలకు పార్టీ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్‌రావు, జెడ్పీ చైర్‌పర్సన్, బీఆర్ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతి, నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జ్ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, ఆయా మండలాల ఎన్నికల ఇన్‌చార్జ్‌లు మెట్టు శ్రీనివాస్, వై సతీష్‌రెడ్డి, సాంబారి సమ్మారావు, చేతుల మీదుగా కార్యాలయ ప్రారంభోత్సవానికి అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేశారు. ముఖ్య కార్యకర్తలు జెడ్పీటీసీలు, ఎంపీపీలు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వందలాదిగా తరలిరావాలనిక్షలక్ష్మణ్‌రావు పిలుపునిచ్చారు.



దసరా రోజు ప్రారంభించడం సంతోషం : సతీష్‌రెడ్డి

టీఆర్ఎస్ పార్టీ బీఆర్ఎస్‌గా ఆవిర్భవించి నేటికి సంవత్సరం. ఇదే రోజు జిల్లా కేంద్రంలో పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించుకోవడం సంతోషకరం. బీఆర్ఎస్ కుటుంబ సభ్యులు అత్యధికంగా హాజరై పండుగ వాతావరణం మధ్యలో నిర్వహించుకునేందుకు తరలిరావాలి.

ఆపదలో మేము సైతం అంటున్న యువత



కన్నాయిగూడెం : మండలంలోని ముప్పనపల్లి సహాయ నిధి గ్రూపు సహాయ సేవలు మరువలేనివని ప్రజలు అనుకుంటున్నారు. ఆపదలో ఉన్నవారికి ఆర్థికంగా ఆదుకుంటున్న గ్రూపు ముప్పనపల్లి సహాయనిధి గ్రూపు.ఈ గ్రూపును కొనసాగిస్తున్న అబ్బు సతీష్‌కు ములుగు జిల్లా ప్రజలు సహాయ సాకారాలు ఇస్తూ ఆదుకుంటు ముందుకు సాగిస్తున్నారు. ఏటూరునాగారం మండలం రొయ్యూరుకు చెందిన సాదరి గంగరాజు కుమారుడు హైదరాబాదులోని ఓ చిన్నపిల్లల హాస్పిటల్‌లో వైద్యం పొందుతుండడంతో నిరుపేద కుటుంబం కావడంతో ఆదుకోవాలని వాట్సాప్ గ్రూపులో సమాచారం తెలుపగా వెంటనే స్పందించిన గ్రూపు సభ్యుడు సతీష్ ఆధ్వర్యంలో బాధితునికి రూ.15 వేలు అందించి ఆదుకున్నారు.

కొమురం భీం ఆశయాలను కొనసాగిద్దాం



ములుగు : కొమురంభీం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే సీతక్క



ఏటూరునాగారం : నివాళులర్పిస్తున్న పీఓ అంకిత్



ఎస్ఎస్‌తాడ్వాయి : కొమురం భీం విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు



వెంకటాపురం(కె)లో..



వాజేడులో..

ఏటూరునాగారం : కొమురం భీం ఆశయాలను కొనసాగిద్దామని ఐటీడీఏ పీఓ అంకిత్ అన్నారు. ఆదివారం ఐటీడీఏ కార్యాలయంలో కొమరం భీం 122 వ జయంతి ఉత్సవాలను ఐటీడీఏ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కొమరం భీం విగ్రహానికి పీఓ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కొమరం భీం రాష్ట్రంలోని ఆదివాసీ తెగల కోసం ఉద్యమించాడని, వారి స్ఫూర్తిని ప్రతి ఒక్క గిరిజన యువత ఆదర్శంగా తీసుకొని ముందుకు తీసుకెళ్లాలన్నారు. కొమరం భీం పోరాట స్ఫూర్తితో ఆదివాసీలు విద్యా రంగంలో ముందంజలో ఉంటూ ఆదివాసి చట్టాలు హక్కులు తెలుసుకొని అభివృద్ధి పయనంలో సాగాలన్నారు. ఐటీడీఏ ద్వారా కల్పిస్తున్న అవకాశాలను అందిపుచ్చుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఐటీడీఏ ఏపీఓ వసంతరావు, పాలనాధికారి దామోదర స్వామి, ఎస్ఓ రాజ్ కుమార్, ఏసిఎంఓ కోడి రవీందర్, తుడుం దెబ్బ నాయకులు పులిసె బాలకృష్ణ, శోభన్, రాంబాబు, టి డబ్ల్యూటియు జిల్లా అధ్యక్షులు నల్లెబోయిన కోటయ్య, మాజీ రాష్ట్ర అధ్యక్షులు పాడెం కృష్ణ ప్రసాద్, ఆదివాసీ ఉద్యోగులు, మహిళలు పాల్గొన్నారు.

ములుగు: ఆదివాసీ పోరాటయోధుడు కొమురం భీం, దివంగత ఐఏఎస్ అధికారి ఐఏఎస్ అధికారి ఎస్ఆర్ శంకరన్ జయంతి వేడుకలను ఆదివారం జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఏఐసీసీ మహిళా ప్రధాన కార్యదర్శి, ములుగు ఎమ్మెల్యే డాక్టర్ ధనసరి సీతక్క ముఖ్య అతిథిగా హాజరై ఇరువురి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆదివాసీల హక్కుల కోసం పోరాడిన మహనీయుడు కొమురం భీం అని కొనియాడారు. కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు గొల్లపల్లి రాజేందర్‌గౌడ్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బానోత్ రవిచందర్, ఎంపీటీసీ మావురపు తిరుపతిరెడ్డి, మండల అధ్యక్షుడు ఎండీ చాంద్ పాషా, వర్కింగ్ ప్రెసిడెంట్లు నల్లెల భరత్, బండి శ్రీనివాస్, షకీల్, కుమార్‌గౌడ్, రవి, అశోక్‌గౌడ్, శ్రీను, ఎండీ లాల్‌పాషా పాల్గొన్నారు.

వెంకటాపురం(కె): మండల కేంద్రంలో కొమరం భీం జయంతి వేడుకలను ఆదివారం గోండ్వాన సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గోండ్వాన సంక్షేమ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు సోమరాజు, పర్శిక సతీష్, వెంకట్, కృష్ణ తదితరులు ఉన్నారు.

ఎస్ఎస్ తాడ్వాయి : కొమురం భీం ఆశయాలను కొనసాగించాలని ఆదివాసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొప్పుల రవి పిలుపునిచ్చారు. కాల్వపల్లిలో కొమురం భీం విగ్రహ ప్రతిష్టాపన కమిటీ అధ్యక్షుడు కొప్పుల శ్యామ్‌కుమార్ ఆధ్వర్యంలో ఆదివారం కొమరం భీం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఉద్యోగుల సంఘం నాయకులు ఆలెం రవి, యూత్ అధ్యక్షుడు సిద్దబోయిన శ్యామ్‌కుమార్, బడే సతీష్, కొప్పుల శివరాజ్, ఉడుముల రాజు, ఆలం శ్రీనివాస్, సాయికిరణ్, సిద్దబోయిన ప్రమోద్‌కుమార్‌లు పాల్గొన్నారు.

వాజేడు: మండల కేంద్రంలో ఆదివారం కొమరం భీం జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ గొంది రమణారావు, ఏఎస్‌పీ ములుగు డివిజన్ అధ్యక్షుడు టింగ బుచ్చయ్య, ఏటిపి మండల అధ్యక్షుడు ఇర్ప బాలాజీ, ఏఈడబ్ల్యూసిపి ఖమ్మం జిల్లా సభ్యుడు కారం గంగరాజు, ఏవిఎస్‌పీ జిల్లా అధ్యక్షుడు బోదెబోయిన సురేష్, శ్రీకాంత్ పాల్గొన్నారు.